## భూకబ్జాదారు నర్సారెడ్డి



గజ్వేల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

- రాజీవ్ రాహదారి వెంట చెట్లనూ అమ్మాడు
- లారీల యూరియాను పక్కదారి పట్టించాడు
- చైర్మన్ పదవులు కూడా అమ్ముకుంటున్నాడు
- డిపాజిట్ రానివాడు విమర్శించడం సిగ్గుచేటు
- మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఫైర్

గజ్వేల్, మార్చి 23: భూకబ్జాదారుడు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డేనని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. గజ్వేల్‌లో భూకబ్జాలు చేసిన చరిత్ర ఆయనదేనని, నల్లాలబావి, పద్మశాలి బట్టల మిల్లు, సింగాయిపల్లిలో కబ్జా చేసిన భూమిని కాఫీ కంపెనీకి అమ్ముకున్నడని మండిపడ్డారు. శనివారం గజ్వేల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజీవ్ రాహదారి వెంబడి ఉన్న చెట్లను, లారీల కొద్ది యూరియాను కూడా అమ్ముకున్నాడని ఆరోపించారు. నర్సారెడ్డి చరిత్ర ఏందో, ఎవరు దళారీ వ్యవస్థను నడిపిస్తున్నరో ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్, టీఆర్‌ఎస్‌లకు ద్రోహం చేసింది నర్సారెడ్డేనని విమర్శించారు. 2018 తర్వాత నాలుగున్నరేండ్లపాటు ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా నర్సారెడ్డి అడ్రస్ ఎక్కడున్నదని నిలదీశారు. 2023లో కేసీఆర్‌పై పోటీ చేస్తే కనీసం డిపాజిట్ రాలేదని ఎద్దేవా చేశారు. మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీ చైర్మన్ పదవులను ఎంతకు అమ్ముకుంటున్నావో పార్టీ కార్యకర్తలకు చెప్పాలని నిలదీశారు. పార్టీ పేరుతో మూడు నెలల కాలంలో ఎంత వసూలు చేశాడో.. ప్రజల ముందు బయటపెడుతానని హెచ్చరించారు. 'నీ చరిత్ర, విధానం ఎందో ప్రజలకు తెలుసు. విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకో. అనవసరమైన ఆరోపణలు చేస్తే బాగుండదు. ప్రజల కోసం పార్టీలు మారాను తప్పా పదవుల కోసం కాదు' అని ప్రతాప్‌రెడ్డి చెప్పారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా తదితరులున్నారు.





శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ బీఎస్పీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవరావు. అనంతరం మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

# బీజేపీ గెలిస్తే రాజ్యాంగం రద్దు!

- రిజర్వేషన్లు ఉండవు.. బడుగులకు ఉద్యోగాలు రావు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దుర్భర పరిస్థితులు
- భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమల్లో ఉన్నది
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి విముక్తికి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయండి
- కాంగ్రెస్‌లోకి గొర్రెలొస్తే.. బీఆర్‌ఎస్‌లోకి సింహాలొచ్చాయి
- మీడియాతో బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): కేంద్రంలో మళ్లీ బీజేపీ గెలిస్తే రాజ్యాంగం రద్దవుతుందని, ఇదే విషయాన్ని బీజేపీ నాయకులు చెప్తున్నారని బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. 400 సీట్లలో బీజేపీని గెలిపించండి.. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని అంటున్నారని విమర్శించారు. రాజ్యాంగం రద్దయితే రిజర్వేషన్లు ఉండవని, బడుగు బలహీనవర్గాలకు ఉద్యోగాలు రావని, గతంలో ఉన్న దుర్భర పరిస్థితులను మళ్లీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అనుభవిస్తారని చెప్పారు. బడుగు, బలహీనవర్గాలు తిరిగి కూలి పనిచేసుకొని బతకాల్సిందేనని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి దేశం, రాష్ట్రాన్ని విముక్తి చేయడానికి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతున్నదని, సీబీఐ, ఈడీ, మీడియా ఇలా.. అన్నింటిని గుప్పిట్లో పెట్టుకొని మోదీ సర్కారు వాటిని దుర్వినియోగం చేస్తున్నదని ఆరోపించారు. బడే భాయ్.. చోటే భాయ్ ఒకే తాను ముక్కలని విమర్శించారు. శనివారం తెలంగాణభవన్‌లో వివిధ జిల్లాలకు చెందిన బీఎస్పీ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవరావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణభవన్‌లో జరిగిన ఈ చేరికలతో గాంధీభవన్‌వర్గాలకు ఈ రోజు రాత్రంతా నిద్రపట్టదని అన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరిస్తే గొర్రెలు వచ్చాయని, కానీ, బీఆర్‌ఎస్ పార్టీ గేట్లు తెరిస్తే సింహాలు వచ్చాయని చెప్పారు. నిజమైన తెలంగాణ బీఆర్‌ఎస్‌లోనే ఉన్నదని, తెలంగాణను మోసం చేసిన వాళ్లు, తెలంగాణను తాకట్టు పెట్టిన వాళ్లు కాంగ్రెస్‌లో ఉన్నారని పేర్కొన్నా రు.

### కపట హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

ఆరు గ్యారెంటీలు ఇస్తామని కపట వాగ్దానాలు చేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500, ఆసరా పింఛను కింద రూ.4 వేలు, రైతు భరోసాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరెంటు పోతున్నదని, సాగునీరు, తాగునీరు అందడం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సోదరుడు కుంభకోణానికి పాల్పడితే సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన బీఆర్‌ఎస్ నేత క్రిశాంక్‌పై కేసు పెట్టి ఫోన్ సీజ్‌చేశారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు కాదు.. మా పిల్లల భవిష్యత్‌కు గ్యారెంటీ ఇవ్వండి, మా బతుకులకు గ్యారెంటీ ఇవ్వండి.. అని సూచించారు. గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గురుకులాలు డ్రగ్స్, గంజాయి కేంద్రాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా చేస్తామని సీఎం ప్రకటించారని, ఆ హామీ ఏమైందని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలకే పరిమితమయ్యారని ఆరోపించారు. తెలంగాణవాదం, బహుజనవాదం వేర్వేరు కాదని పేర్కొన్నారు. తన కోసం తాను ఐపీఎస్ కాలేదని, తన కోసం తాను బీఎస్పీలో చేరలేదని, తన కోసం తాను బీఆర్‌ఎస్‌లో చేరలేదని చెప్పారు. డప్పు కొట్టిన చేతులు డాలర్లు సంపాదించాలని, చెప్పు కుట్టిన చేతులు చరిత్రను తిరగరాయాలని, ఆ తపనతోనే ఇదంతా చేస్తున్నానని తెలిపారు.

### బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి పనిచేయాలి: బాల్క

ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఏదో పదవి ఇస్తామని ఆఫర్ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం ఆయన ఆధిపత్య కుల భావజాలం, అహంకారం ఆయనలో కనిపించిందని బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ బాల్క సుమన్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. సెల్‌ఫోన్‌ను బ్రహ్మాస్త్రంగా ఉపయోగించుకోవాలని కోరారు. తన రక్తంలో అంబేద్కర్, తన గుండెలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. దళితులకు దేశంలో ఎవ్వరూ చేయని అనేక పథకాలను, కార్యక్రమాలను అమలుచేసిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన ఎంపీ అభ్యర్థుల జాబితాను పరిశీలించాలని కోరారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతోపాటు అన్ని సామాజికవర్గాలకు అవకాశం కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీఆర్‌ఎస్ నాయకులు సైదులు, రజనీ సాయిచంద్, దూదిమెట్ల బాలరాజుయాదవ్, తుంగ బాలు, గంధం రాములు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలో ముందుండి కీలక పాత్ర పోషించాలి:కేకే

పార్టీ క్యాడర్‌లో కొత్త జోష్ కనిపిస్తున్నదని బీఆర్‌ఎస్ సెక్రటరీ జనరల్, పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు చెప్పారు. పార్టీలో ముందుండి కీలక పాత్ర పోషించాలని పార్టీలో చేరుతున్న వారికి ఆయన సూచించారు. క్యాడర్‌లో కనిపిస్తున్న ఉత్సాహాన్ని ప్రణాళికాబద్ధంగా అమలుచేస్తే విజయం తథ్యమని పేర్కొన్నారు. క్యూబాలో తొమ్మిది మందితోనే తిరుగుబాటు వచ్చిందని గుర్తుచేశారు. ఆ తిరుగుబాటు కాస్త రష్యాకు వచ్చే సరికి సోషల్ రెవల్యూషన్‌గా మారిందని చెప్పారు. సికింద్రాబాద్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పద్మారావుగౌడ్‌ను ఎంపిక చేయడం ఒక విప్లవమని పేర్కొన్నారు. పార్టీలో బడుగువర్గాలు ముందుండటం పెద్ద విప్లవమని చెప్పారు.

# ఆవేశం స్టార్ పొన్నం

- మంత్రిగా ఆయనను బర్తరఫ్ చేయాలి
- ఆర్డీవో, తహసీల్దార్లు నాకు ఫోన్ చేయలేదు
- ఎమ్మెల్యే దానంపై అనర్హత వేటు వేయాలి
- కరీంనగర్ లోక్‌సభలో గెలిచేది బీఆర్‌ఎస్సే
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



కరీంనగర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కరీంనగర్ కార్పొరేషన్, మార్చి 23: మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారని బీఆర్‌ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఆయన ఆర్డీవో, తహసీల్దార్‌కు కాన్ఫరెన్స్ కాల్ చేసి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతికి ఇవ్వొద్దని చెప్పడం సిగ్గుచేటని, 'ఆయనో ఆవేశం స్టార్' అని ఎద్దేవా చేశారు. తాను హుజూరాబాద్ ప్రజలు ఓట్లు వేస్తే గెలిచానని, మరి మంత్రి ఇక్కడి ప్రజలకు వ్యతిరేకంగా ఉండాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఆర్డీవోపై చర్య తీసుకోవాలని సీఎస్‌కు ఫిర్యాదు చేసిన మంత్రి పొన్నంను మంత్రి వర్గం నుంచి ఎందుకు బర్తరఫ్ చేయకూడదో చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్‌లో మాజీ ఎంపీ వినోద్ క్యాంపు కార్యాలయంలో కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆర్డీవో, తహసీల్దార్ నుంచి తనకు ఒక్క ఫోన్ కాల్ కూడా రాలేదని, దీనిపై విచారణకు సిద్ధమని ప్రకటించారు. ఈ ఆడియో మంత్రి కార్యాలయం నుంచే లీక్ అయ్యిందని, అది కూడా తెలుసుకోలేని పొన్నం ప్రభాకర్ అమాయకులైన ఆర్డీవో, తహసీల్దార్‌ను బలిచేస్తున్నారని దుయ్యబట్టారు. హుస్నాబాద్‌లోని అమ్మనగుర్తికి చెందిన తిరుపతిగౌడ్ మాట్లాడితే మంత్రి అని మరిచిపోయి ఇష్టారాజ్యంగా బూతులు తిట్టారని విమర్శించారు. కరీంనగర్ ఎంపీగా కొనసాగిన సమయంలోనూ పొన్నం ఇలాగే ఎగిరిపడితే ఇక్కడి ప్రజలు తన సొంత డివిజన్‌లోనే 23 ఓట్లు కూడా తెచ్చుకోని గొప్ప లీడర్ అని విమర్శించారు. అధికారులు కూడా ప్రోటోకాల్‌ను ఉల్లంఘించి ఇబ్బందిపడొద్దని సూచించారు. మంత్రి మాటలు విని నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవద్దని కోరారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినా కమలాపూర్‌లో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం సంతోషమేనని కానీ, చెక్కులతోపాటు కాంగ్రెస్ చెప్పిన తులం బంగారం కూడా ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. పోలీసులకు రావాల్సినా పీఆర్‌సీలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, మరి ఎందుకు ఇప్పించటం లేదని ప్రశ్నించారు. ములుగు జిల్లాలో మంత్రి సీతక్క పోలీసులకు పీఆర్‌సీ ఇప్పించినట్టు తనకు సమాచారం ఉన్నదని, మరీ కరీంనగర్ జిల్లాలో పోలీసులకు ఇప్పించడంలో మంత్రి పొన్నంకు చేతకావటం లేదా? అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన్ను కాంగ్రెస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత ఇంత కన్నా సాక్ష్యం ఇంకేం ఉంటుందని ప్రశ్నించారు.

# నా కొడుకుల్లారా.. ముడ్డిబొక్క పగలగొడ్తా!

మొదటిపేజీ తరువాయి...

పదజాలంతో దుర్భాషలాడిన వాయిస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. వివరాల్లోకి వెళితే.. హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలంలోని అమ్మనగుర్తిలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ విజ్ఞప్తితో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసింది. అయితే, పాఠశాల పక్కన ఉన్న స్థలంలో ఏర్పాటు చేయటానికి వీల్లేదని నాడు కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో సబ్‌స్టేషన్ పనులు ప్రారంభం కాలేదు. తాజాగా, ఈ నెల 14న మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ స్థలంలోనే సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. సబ్‌స్టేషన్ పనులు పాఠశాల పరిధిలో ప్రారంభిస్తే అడ్డుకుంటామని ఒక రోజు ముందుగానే బీఆర్‌ఎస్ నాయకులు ప్రెస్‌మీట్ పెట్టారు. ఆ గ్రామానికి చెందిన తిరుపతిగౌడ్ అనే వ్యక్తి.. సబ్‌స్టేషన్‌ను వేరో చోటపెట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నంకు (ఈనెల 13న) ఫోన్ చేశారు. అవతలి వ్యక్తిని పూర్తిగా మాట్లాడనివ్వకుండానే మంత్రి ఊగిపోయారు. వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల కల్యాణలక్ష్మి చెక్కుల విషయంలో గతంలో పనిచేసిన హనుమకొండ ఆర్డీవో, కమలాపూర్ తహసీల్దార్ మాధవి, మంత్రి మధ్య జరిగిన సంభాషణ కూడా లీకైన విషయం తెలిసిందే. దీంతో సదరు ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు మంత్రి పొన్నం ఫిర్యాదు చేసిన తీరు వివాదాస్పదమైంది. ఇంతలోనే మరో ఆడియో లీక్ కావటం గమనార్హం.

**లీకైన ఆడియో సంభాషణ ఇదీ..**

**తిరుపతి :** సర్.. నమస్తే
**మంత్రి :** నమస్తే
**తిరుపతి :** అమ్మనగుర్తి తిరుపతిగౌడ్ సర్.. నేను
**మంత్రి :** చెప్పయా..!
**తిరుపతి :** మీరు అమ్మనగుర్తి వస్తున్నారు కదా
**మంత్రి :**అవును
**తిరుపతి :** అది.. స్కూల్‌లో.. బయట గవర్నమెంట్ ల్యాండ్స్ బొచ్చెడు ఉన్నాయి.. స్కూల్‌లో.. అదీ..!
**మంత్రి :** ఎందుకు ఇచ్చింద్రు పర్మిషన్? బుద్ధి లేదా వెధవ నా కొడుకులకు? నేను తీసుకున్నానా పర్మిషన్? ఆ.. వాడెవడయ్యా నన్ను ఆపుతా అంటడు. మంచిగా రెక్వెస్ట్ చేస్తే ఆగుత. అడ్డుకుంటామంటే ముడ్డి పగులకొడుతా నా కొడుకుల ఒక్కొక్కళ్ల..
**తిరుపతి :** రిక్వెస్ట్
**మంత్రి :** ఏం తమాషా దొబ్బుతుంద్రా బోసిడి నా కొడుకులు? నేను తీసుకున్నానా పర్మిషన్ సబ్‌సేష్టన్‌కు? నలుగురు పిల్లలు లేరు మీ ఊరోళ్లంతా. ఎవ్వరిచ్చిర్రో పర్మిషన్ ఇచ్చిర్రు. ఎవ్వడైనా అడ్డుకుంటే చెప్తా. ముడ్డి బొక్క రాలగొడుతా. నకరాలు చేయకుర్రి.

## కేంద్రానికి, దర్యాప్తు సంస్థలకు మధ్య సంబంధం ఉండదు

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వానికి, దర్యాప్తు సంస్థలకు మధ్య ఎలాంటి సంబంధం ఉండదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అయినా కూడా ఈ విషయంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, టీఎంసీ పార్టీలు బీజేపీని విమర్శించడం తగదని తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 'ఢిల్లీ ప్రభుత్వంలోని అధికారుల ఫిర్యాదు మేరకు లిక్కర్ పాలసీపై దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తు సంస్థల ముందు అందరూ సమానమే. అవినీతి, కుంభకోణాలపై విచారణ జరపకుండా ఎలా వదిలేయగలం' అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ లిక్కర్ పాలసీలో మార్పులు చేస్తున్నప్పుడు కవిత సహకరించారని ఆరోపించారు. రాష్ట్రంలో ఓపెన్‌బార్లు, బెల్ట్ షాపులను తొలగిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. కోట్లు సంపాదించాలన్నదే మీ లక్ష్యమా? అని కిషన్‌రెడ్డి నిలదీశారు.

## బీఆర్‌ఎస్‌కు తేరా చిన్నపరెడ్డి రాజీనామా



నల్లగొండ ప్రతినిధి, మార్చి 23 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు శనివారం పంపారు. నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిత్వాన్ని చిన్నపరెడ్డి ఆశించారు. కేసీఆర్ అన్ని సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని మరో సీనియర్ నేత కంచర్ల కృష్ణారెడ్డిని శనివారం అభ్యర్థిగా ప్రకటించారు. దాంతో చిన్నపరెడ్డి వెంటనే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా, చిన్నపరెడ్డి టీడీపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించగా మొదటిసారి ఓడిపోయారు. తర్వాత 2019లో జరిగిన ఉప ఎన్నికలో అదే స్థానం నుంచి మరోసారి బీఆర్‌ఎస్ అవకాశం కల్పించగా ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఆయన ఇటీవల బీజేపీ నల్లగొండ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నం చేసి విఫలమైనట్టు ప్రచారం జరిగింది.


## కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

### శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో



రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:28 Yrs, 6ft, B.Tech, MS, SWE, USA, 200K P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech , MS, Software, USA, 150K P/A, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★రెడ్డి:27 Yrs, 5'10", B.Tech, (Bits Pilani), SWE, Bangalore, 22 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:26 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 10 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★కాపు:26 Yrs, 5'11", CA, Own Business, Hyd, 40 Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777 | ★కాపు:24 Yrs, 5'6", B.Tech, Sr.SWE,9 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★మున్నూరుకాపు:27 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A, Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9701960229 | ★కమ్మ:25 Yrs, 5'4", B.Tech, SWE Banglore, 19 Lakhs P/A, గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ముదిరాజ్: 28 Yrs, 5'11", B.Tech, Associate Manager, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★పద్మశాలి:24 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A గల వధువుకు (India/USA) వరుడు కావలెను. 7207930999 |
| ★పద్మశాలి:28 Yrs, 5'9", B.Tech, IIT, SWE, Hyd, 90 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★ముదిరాజ్:25 Yrs, 5'6", B.Tech, SWE, Hyd, 50,000 P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★శెట్టి బలిజ (గౌడ):29 Yrs, 5'8", B.Tech, Sr.SWE, Hyd, 23 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★గంగపుత్ర: 28 Yrs, 5'6", B.Tech, SWE, Hyd,15 Lakhs P/A, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★SC-మాల:27 Yrs, 5'8", B.Tech IIT, Team Leader, Hyd, 2 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★హిందూ (మాల): 37 Yrs, 5'2", MBBS, MD, Gynocalogyst, Hyd, 2 Lakhs P/M, Well Settled వధువుకి Doctor/SWE వరుడు కావలెను. 9701960229 |
| ★రెడ్డి (రెండవ పెళ్ళి):33 Yrs, 5'8", M.Tech,SWE, Hyd, 10 Lakhs P/A, Well Settled గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★Cast No Bar:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★కులపట్టింపు లేదు (రెండవ పెళ్ళి):35 Yrs, 5'10" Diploma, Own Business, 30 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★రెడ్డి (రెండవ పెళ్ళి):30 Yrs, 5'4", B.Tech, MS, Sr. Data Scientist, 140K P/A, USA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599 |

### మన ముదిరాజ్ మ్యాట్రిమోని.Com



Bhumaiah

ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక మార్చి 31 (ఆదివారం) సీతాఫల్‌మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సురేష్ థియేటర్ ఎదురుగా, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ నందు నిర్వహించబడును.
రిజిస్ట్రేషన్ ఫీజు: 500/-
Ph: 9985555136/9985555036/9014342767
www.manamudirajmatrimony.com

### కళ్యాణ వేదికలు

★ 14-04-2024 బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) Free Registration Bhavani Matrimony, Hyd. Ph: 9704656103 (9533608887-WhatsApp)

★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

### వధువు కావలెను

★ రెడ్డి/లేట్ మ్యారేజ్: 34 Yrs, నెలకు లక్ష రూపాయల ఆదాయం, Hydలో సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్సీ/విడో OK కుల, కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్ ఫోన్: 7989079290

4 లైన్ల ప్రకటనకు 500/- [+GST అదనం]
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857






